## పెద్ద కథ

3వ వారం



# బొడ్రాయి ..భూపాల్...

"తప్పే చేస్తే ఎట్ల చేసిందో తెల్వాలె గదా! ఇది ఊరు. అడివి గాదు. ఇడిసి పెట్టేదీలేందీ దాని అత్తగారి మీదుంటది గానీ, ఒక ఇంటికిచ్చిన నీ మాట నెగ్గదు. అది వాళ్ళ ఇష్టం" అని

"అబ్బా! నీ తెలివికి మెచ్చుకోవాలె జానకమ్మా! చాల హుశారు చూపించే ప్రయత్నం చెయ్యకు. నీ బిడ్డది తప్పే కాదు, దాని అత్తమామల్నే అడగమంటావ్! నీ ఇంట్లోనే ఇష్టదుంది గదా! రోజూ దాని కడుపు నీకు కనిపిస్తూంటె పెనిమిటి లేందే ఇదెట్లా పెరుగుతోంది?

ఏందీ కథ అని ఒక్క సారన్నా నీ బిడ్డను అడగ లేదా?" అన్నాడు అయ్యవారు.

"అయ్యా: నా అల్లుడు బైటి దేశం బోయినట్టు నాకు తెలిస్తే గదా ఆయన లేడనుకునేది? ఐతే నా బిడ్డె అత్తగారింట్ల ఎన్ని కష్టాలు పడ్డదో ఆ కష్టాలల్ల నేను బాగం పంచుకోలేదు. నాలుగు నెల్ల కింద నా ఇంటి కొచ్చిన నాటి నుండి అది నెత్తి నొప్పి అన్నా, కడుపు నొచ్చినా కాలు నొచ్చినా తల్లిగా అడిగి బాధ తీర్చె దాన్ని, కానీ దానికి ఈడ ఏ బాధా లేదు. అసొంటప్పుడు అదేంది? ఇదేందని నేనెందుకడగాలె? దాని సుఖమే నా సుఖం. కదు పైతే అయిందేమో రేపు పిల్లను గని తల్లి లెక్క సుఖపడ్తది. నన్ను మీరందరు ఏమనుకున్నాసరే! ఇగ పరువూ మర్యాదా అంటరా! నాకు ఏం లేవు. బుక్కెడు బువ్వ కోసం నా ఒక్క జీవి కోసం, ఏదో చిల్లర దుకాణం పెట్టుకొని బతుకు తున్న. అది గూడా లేన్నాడు నాకు తిండి పెట్టి సాకే దాతలుంటె అప్పుడు పరువు, మర్యాదా కోసం చూస్త. ఐనా ఒకరి బతుక్కు నేను కర్తను గాను, అది చిన్న పిల్లగాదు... దాని ఇష్టం. నేనైతే దాని కడుపులో కాసే కాయ దాని అత్తగారింటి వెట్టుదే అనుకుంటున్న. మరి ఈ పంచాదెందుకు పెట్టినట్టూ అంటె నా సొత్తు అబ్బలేదని, నేను నాకున్నదంతా ఆళ్ళ అరిశడాన కొట్టక పోతిననీ."

"అబ్బా! అబ్బా!! ఇందిరాగాంధీని మించిన తెలివి నీకుంది జానకమ్మా! ఇప్పుడు నిన్ను ఏమ డిగినా లాభం లేదు. ఐతే..." అని కోదండం అంటూండగానే మధ్యలో రామలింగం తండ్రి కోటి లింగం అందుకుని "పెద్ద పటేలా సూసింద్రా దాని బజ్జారి గుణం! దాని బిడ్డను నాయిన్నెల్ల కిందనే ఇంట్ల కొటేళ్ళ ఏసి తగులపెట్టేస్తే పీడ పొయ్యేది. భూ ప్రపంచంల ఎక్కడనన్నా పెని మిటి లేందే పిల్లలు పుడతారా? మావోడు కానని దేశాలుంటే దీనికి కడుపెట్లా ఆయె? ఈమెతల్లి గాదు! అడుగొద్దు. తల్లీ పిల్లా మా ముఖాలు నల్లగ జేసింద్రు. మేం తలెత్తుకుని ఈ ఊర్ల ఎట్లా బతకాలె" అన్నాడు మనిషి నిలువునా వణికిపోతూ.

కోటిలింగం భార్య యశోదమ్మ "మేం దాన్ని బాధలు పెట్టినమట. దేశంల లేని బాధలు పెట్టినమా? ఎవరైనా బుద్ధులు చెప్తకోరా? ఇంట్ల పనులెట్ల జెయ్యాల్నో చెప్తకోరా? ఇదేమో బ్రహ్మ సోద్యమాయే" అని చేతులు ఊపుతూ గట్టిగా అంది.

"ఓ ముసలమ్మా నువ్వుందు లొల్లి పెట్టకు. ఇక్కడ మేం ఉన్నంగదా! అన్నీ అడుగుతం" అన్నాడు హనుమంతు పటేలు.

అంతలో తెనుగు కులస్తుడు పెద్ద యాదయ్య కలుగజేసుకుని "పాతవి తోడుకుంటే బోకులే బైటపడ్తయి. మనను మల్ల మాట్లాడనియ్యకుండ జవాబు చెప్పింది జానకమ్మ. ఇంగ అదంతా గాదు. ఉన్న యిషయం ఉన్నట్టు ఆ పిల్లదాన్నే అడుగుదాం. ఆమె ఏం చెప్తదో తెలుస్తది గదా" అన్నాడు దగ్గుతూ.

జనంలో గుసగుసలు మొదలయ్యాయి. అందరి చూపులు పద్మమీదే ఉన్నవి. సుజాత ఇదంతా జాగ్రత్తగా గమనిస్తోంది. ఇంతలో ఇంకా కొందరు స్త్రీ పురుషులు అక్కడికొచ్చారు. ఇక అప్పుడు ఊర్లోని అన్ని కులాల జనం వచ్చినట్టే అయింది.

"ఏమమ్మా పద్మమ్మా! నీ మొగుడు మమ్ము లను పంచాది చెప్పమని ఎందుకు పిలిచిండో నీకు దెల్సు గదా! మరి నువ్వేం సమాదానం చెప్తవ్?" అని అడిగాడు కోదండం.

పద్మ అందరిలా లేచి నిలబడలేదు. కూర్చునే



వుంది. ఒకసారి తలెత్తి పెద్దలు కూర్చున్న అరుగు దిక్కుగా చూసింది. తర్వాత తల దించుకుంది.

పద్మ వయసు ఇరవై ఏండ్లకు మించి వుండదు. గున్నమామిడి కొమ్మలా, గుమ్మడి పువ్వులా వుంటుంది. ముఖం నిండా మిసిమి, దీపాల కాంతిలో సైతం ముఖంలోని కళకొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. తీక్షణమైన ఆమె చూపులు చంద లత్వానికి లోనయ్యాయి. భుజాల నిండా కొంగు సర్దుకుని, తల దించుకొని కూర్చుంది.

"ఏందీ సవ్వడు జెయ్యవూ? మీ ఆయన చెప్పింది నిజమేనా? నువ్వు మీ ఆయనను చూసి ఎంతకా లమైందీ?" అని అడిగాడు హనుమంతు.

పద్మ మౌనంగానే వుంది.

జనంలో మళ్ళీ కలకలం. ఆ జనంలో నుండే ఆడవాళ్లు "చెప్పరాదే షిల్లా పీడ పాడుగానూ" అని ఒకరంటే, "సుద్ద వూస లెక్క కూసుంటేగాదు. చెప్పు" అని ఒకరు, "అమ్మో ఏమెరుగని మొల్లి నల్లి లెక్కనే కూసుంది" అంటూ మరొకరు అన్నారు. ఇలా చెప్పు... చెప్పు.... చెప్పు అని పదిమందీ ఆనేసరికి –

"మా ఆయినే" అంది పద్మ.

"ఏందీ మీ ఆయినా? దూబాయ్ కెళ్లి ఎప్పుడొచ్చిండే?" అడిగాడు కోదండం.

"కలలొచ్చిండు. పక్కేసుకున్నం. నాకు గంతే తెలుసు" అంది పద్మ. ఈ మాట అందరికీ వినిపించింది. కొందరు నవ్వుతున్నారు.

మళ్ళీ కోదండమే "ఇన్నరా ఆడోళ్లంతా! ఏల సుజాత పంతులమ్మా ఇన్నరా? స్త్రీలోకం, మహిళాలోకం, ఏ దేవుడు వరమిచ్చినా పెనిమిటి లేంది పిల్లలు పుట్టరుగదా? మరి ఈమెకు మొగడు కలలొస్తె కడుపైందట. అదీ ఎప్పుడూ?! ఈ పందొమ్మిది వందల తొంభై ఐదో సంవత్సరంలో... ఈమె ఇంకా మనందరి చెవ్వులల్ల పువ్వులు ఉన్నయను కుంటున్నది. కాకమ్మ కథలు, పుక్కిటి పురాణాల కాలం చెల్లిందని తెలుసుకుంటలేదు. ఇక ఎవరన్నా మీరే ఇవ్వండి ఈ చిక్కు" అన్నాడు.

మళ్ళీ గోల ప్రారంభమైంది. తలా ఓ తిట్టు పద్మకు అందుతూనే వుంది. ఇంకా ఊరుకోలేక సుజాత పద్మ దగ్గర కెళ్ళింది. ఐదు నిమిషాలు ఏదో మాట్లాడింది. ఐనా పద్మ మరోసారి నోరు విప్పలేదు. తన మనసుమన్న మాట చెప్పలేదు. కోటిలింగం, రామలింగం బండ బూతుల వర్షం కురిపిస్తున్నారు. యశోదమ్మ శాపనార్థాలు పెడుతోంది. ఐదు నిమిషాలు గడిచాయి.

"ఇట్ల మర్యాదతోని అడిగితే ఇనెటట్టు లేదు. నాలుగు అంటించాలె" అన్నాడు హనుమంతు.

అతని పక్కన కూర్చున్న పెద్దలు వంతపాడి "అవును! అవును" అన్నారు.

జానకమ్మ మనసంతా భయంతో నిండిపోయింది. ఎంత గుండె దిటవు చేసుకున్నా ఆ వాతావరణం కలచివేస్తోంది. పిల్లను ఏం చేస్తారు? కొట్టి చంపేస్తారా? ఇప్పుడేం చేయను? అని మథనపడుతూ బిత్తరచూపులు చూస్తోందేగానీ, ఆ పెద్దల ముందుకెళ్ళి బతిమాల దలచుకోలేదు. కాళ్ళు మొక్కాలని అనుకోలేదు.

ఇంతవరకూ ఓపిక పట్టిన సుజాతకి ఇంకా స్తబ్దత భరించనలవి కాలేదు. "ఆగండి. ఇది మరీ అమానుషం. పశుత్వం, రాక్షసత్వం. ఆ పిల్ల నిండు చూలాలు. మీరు ఈ తీరుగ హింస పెట్టడం దారుణం" అంది. పౌరుషంగా లేచి ముందుకు నడిచింది.

"ఆమెను కొట్టి నిజం చెప్పించవద్దనుకుంటె కట్టేసే కొట్టాలని ఏముంది? ఇంతమందిని కాదని కడుపుతో పాటు పారిపోతది! ఐనా తప్పు చేసింది ఆమె ఒక్కతేనా? ఆ పురుషుడు ఈ ఊర్లో ఇక్కడే లేడా? వాడెందుకు రాడు ముందుకు?! మనిషి కాడా, చీమూనెత్తురూ లేదా?" అంది సుజాత జనం మధ్యలో కొచ్చి...

జనమంతా విన్నారు. గాలి వీస్తున్న సన్నని చప్పుడు మినహా అక్కడ అలికిడే లేదు. ఎవరూ ముందుకు రాలేదు.

కోదండం సైగ చేయగానే వెంకటయ్య తన చేతిలో వున్న తాళ్ళు పక్కన పారేసి వావిలి బరిగెలతో ఆమె దగ్గరకెళ్ళాడు. నాలుగింటిలో మూడు పక్కనున్న వాడి చేతికిచ్చి, ఒక్క బరిగెతో ఆమె వీపున గట్టిగా రెండు దెబ్బలు వేశాడు.

పద్మ నోట మాట లేదు కానీ, ఆమె తల్లి భళ్లున ఏడుస్తూ "నా బిడ్డె చచ్చెరో దేవుడో" అంటూ వెళ్లి కూతుర్ని వాటేసుకుంది. ఆమెను పక్కకి లాగేశాడు వెంకటయ్య.

తాకిన దెబ్బలతో పద్మ ఒళ్లంతా ఒక్కసారే జలదరించింది. ఎర్రగా వాతలొచ్చాయి. ఐనా పళ్లు బిగపట్టి కట్టలు తెంచుకు ముంచుకొస్తున్న దుఃఖాన్ని ఆపుకుంటూ దెబ్బ తాకిడితో వంగిన శరీరాన్ని మళ్లీ పైకి లేపింది. కళ్ళ నుండి ఏకధారగా నీళ్లు కారుతున్నాయి. ముఖం కంద గడ్డలా మారింది. తల వెంట్రుకలు చెల్లాచెదురై ముందుకు వాలుతున్నాయి.

కోదండం దిక్కు చూసిన వెంకటయ్య పద్మ ఇంకా నోరు విప్పనందున వరుస మరో దెబ్బ ఇంకా గట్టిగావేశాడు. మళ్ళీ నాలుగో దెబ్బ వేసేందుకు బరిగె పై కెత్తాడు.

"ఎంకటయ్యా ఆగు... ఆమెను కొట్టొద్దు"

## డాక్టర్ వద్దు

"నాకీ డాక్టర్ ఇచ్చే ట్రీట్‌మెంట్ వద్దు" అనారోగ్యంగా ఉన్నమంత్రి అన్నాడు సెక్రటరీతో.

"అదేమిటి గురువుగారూ! మీ రికమెండేషనుతోనే గదా వాకు మెడిసిన్ సీటొచ్చింది..." ఆశ్చర్యంగా అడిగాడు డాక్టర్ వినయ్.

"అందుకే వద్దంటూంది! ఎవరన్నా మెరిట్‌తో, పైకొచ్చిన డాక్టర్ని పట్రా సెక్రటీ!" ముసుగుత న్నాడు మంత్రి!

– బద్దిగం

అంటూ జనంలో నుండి అరుపు. అందరూ అటు దిక్కు చూశారు. అతను 'బాజారు'. ఆశ్చర్యం 'ఊరి చాకలి. పెళ్లి కాలేదు. ఇరవై ఐదేండ్ల యువకుడు. కులం తప్ప మర్యాదా మన్ననా మరిచి పెద్ద కులం దానితో సంబంధం! నిజమా!' జనంలో ఆలోచనలు.

అమ్మలక్కలు ముక్కున వేలేసుకున్నారు. పురుషులు కొందరు గుర్రుగా చూస్తే, కొందరు బాజారును 'భలే పనిరా' అన్నారు వ్యంగ్యంగా.

బాజారును పంచాది పెద్దలు ఎన్నో ప్రశ్నలడిగారు. అన్నిటికీ అతను దాపరికం లేకుండా జవాబులు చెప్పాడు.

"వాన్ని చితకదన్నాలె కాలో చెయ్యో నరకాలె" అన్నారు ఎవరో.

బాజారును కొట్టలేదు. తిట్టారు. పెద్ద మనుషులనే పంచాయతీ సభ్యులతో బాటు కోటిలింగం, రామలింగం కూడా కూర్చొని చర్చించుకున్నారు. తర్వాత ఓ నిర్ణయానికొచ్చి తీర్పు చెప్పేందుకు సిద్ధమవుతుండగా సుజాత ముందుకొచ్చింది. వచ్చి...

"పెద్దలు మన్నించాలి. మీరు తీర్పు చెప్పేముందు ఒక్కసారి నా విన్నపం వినండి. ఈ ఇద్దరు నేరస్తులతోపాటు వీళ్ళ కన్నా పెద్ద నేరం చేసిన కుటుంబాన్ని మీరు మర్చిపోవొద్దు. అది కోటిలింగం కుటుంబం. వాళ్ళలో మొదటి ముద్దాయి ఇప్పుడు మీతో వున్న రామలింగం. రామలింగం తమ బతకడానికి ఏం తక్కువుందని దుబాయ్ దేశం వెళ్లాడు? ప్రస్తుతం వున్న ఆస్తితో మూడు తరాలు బతకొచ్చు గదా? పోనీ దుబాయ్ వెళ్లదలిచినోడు పెళ్ళెందుకు చేసుకున్నాడు? ఎక్కడుంచి వెళ్ళాడు? ఎవరి కోసం చేసుకున్నాడు? ఐనా అతని వయస్సెంతా? ఆ అమ్మాయి వయస్సెంత? పెండ్లి నాటికే నలభై ఏండ్ల పైబడ్డ తాను, ఇరవై ఏండ్లన్నా లేని పిల్లను ఎందుకు, ఏ ఆశతో చేసుకున్నాడు? ఆస్తి కోసమేగా? సరే! ఈనాడు అతని భార్య, ఆ పదుమపిల్ల తెలిసో తెలియకో, ఏ మానసిక



## డాక్టర్ జాకీఛాన్

ఆబాల గోపాలాన్నీ ప్రపంచ వ్యాప్తంగా తన కుంగ్ ఫూ మాయాజాలంతో అలరించి, వారి ఆదరాభిమానాలను ఎంతగానో చూరగొంటున్న సుప్రసిద్ధ నటుడు జాకీఛాన్‌కు పిహెచ్.డి. పురస్కారం లభించింది. హాంకాంగ్‌లోని బాప్టిస్ట్ యూనివర్శిటీవారు సోషల్ సైన్సెస్‌లో జాకీకి డాక్టరేట్ ఇచ్చి సన్మానించారు. ఆ సమయంలో పొడవైన గౌన్‌ను ధరించి, తన అభిమానులందర్నీ చిరునవ్వులతో ఆనందింపజేశాడు జాకీ! చిత్రమేమిటంటే డాక్టరేట్ పొందిన జాకీ ఛాన్ కనీసం ఏ వీధిబడిలో కూడా చదవలేదు. తన 7వ ఏటనే ఇంటి నుంచి వెళ్ళిన అతను ఒక డ్రామా ట్రూప్‌లో చేరాడు. అటు పిమ్మట స్వయంకృషితో అంచెలు అంచెలుగా ఎదిగి, ప్రస్తుతం సినీమా ప్రపంచంలో రారాజుగా వెలుగొందుతున్నాడు. తనకు సినిమా ప్రపంచంలో అనేక బహుమతులు లభించినా, డాక్టరేట్ బిరుదు లభిస్తుందని ఎన్నడూ ఊహించలేదని ఆ నటుడు సంతోషంతో అన్నాడు.

('ది వీక్' ఆధారంగా)

—కొడిమెల శ్రీరామమూర్తి

స్థితిలోనో, కాదంటే మోసంతోనో నేరస్తురాలుగా ఇక్కడ నిలబడి వుంది. ఆమె మీద మోపిన నేరం అక్రమ సంబంధం. అట్లాంటప్పుడు నలభై ఏండ్ల ప్రాయం మించిన ఆమె భర్త రామలింగం ఇంతవరకూ ఏ స్త్రీతో అక్రమ సంబంధం లేకనే వున్నాడా? లేదని గుండె మీద చెయ్యేసుకొని చెప్పగలడా? అది పోనీ పురుషుడు అంటారేమో! మీరు స్త్రీలు కారు కనుక. పోనీయండి. రామలింగం తన జీవిత భాగస్వామిగా వుంటుందనుకున్న మనిషి అత్తగారింట్లో ఏ సుఖమూ లేక రోజూ ఎన్ని కష్టాలు పడుతూ కాలం వెళ్లబుచ్చుతుందో ఒక్కసారన్నా ఆలోచించాడా? తనకు డబ్బు మినహా మరేం అక్కర్లేదా? ఇవ్వన్నీ అడగండి. అతన్నేగాదు; కోటిలింగంగారినీ, యశోదమ్మనూ ప్రశ్నించి ఆ తర్వాత పద్మకైనా, బాజారుకైనా శిక్ష వేయడం మంచిది. ఐతే ఒక్క సూచన లేదా మనవి. ఈ కేసులో నష్టపోయింది, అవమానపడింది, శారీరకంగా, మానసికంగా బాధకు గురి అయిందీ ఒక ఆడమనిషి అని మర్చిపోక తీర్పు చెప్పండి" అన్నది అందరికీ వినిపించేలా.

ఆడవాళ్లు సుజాత దిక్కు చిరునవ్వుతో చూశారు. కొందరు 'అట్లా అడుగు' అన్నారు. ముసలమ్మలు మౌనంగా పటేల్ల దిక్కు చూస్తున్నారు.

"ఇక ఈమె మాట్లాడితే ఊరికి అమాసే లేదంటది" అన్నాడు అయ్యవారు.

"పంతులమ్మా ఇది మా ఊరి వ్యవహారం. మిమ్మల్ని పిలిచింది వినేటందుకే, మా మెదడ్లు తినేటందుకూ, సూచనలిచ్చేటందుకుగాదు" అన్నాడు కోదండం.

"నువ్వు అన్ని తాకుడులు తిన్నదానివి కాదు. మేం నువ్వు పుట్టక ముందు నుండే ఇక్కడ పంచాదులు తెలుపుతున్నం గావొచ్చు. 'ఏం జెప్పాల్నో మాకు తెలుసు. 'నక్క పుట్టి నాలుగు వారాలు కాలేదట. ఇంత గాలీవానా ఎన్నడూ ఎరుగనన్నదట' అన్నాడు హనుమంతు.

"ఓ హనుమంతు పటేలా తోక ఉన్నట్టు సామెత బాగనే జెప్తివి కొనకు. టీచరమ్మను నక్కా, కుక్కా అనకు. మంచిగుండదు. గాల్లె దీసేసినట్టు తీసెయ్యకు. తెలివికి చిన్నా పెద్దా ఉండదని మీరే చెప్తరు గదా! మన ఊళ్ళోగాదు ఏ ఊర్లనైనా న్యాయం ఒక్కతాల్లనే వుండాలె. దేశం లున్న ఊర్లన్నీ ఆమేయే. ఆమె చెప్పిన మాటల ఏమన్న మంచి వున్నదేమో సూదుండ్రి. గంతేగని, నల్ల లీగెను తీసేసినట్టు తీసేస్తె బాగుండదు" జనంలో నుండి ముందుకొచ్చి సూటిగా చూస్తూ అన్నది కురుమ చంద్రమ్మ.

చంద్రమ్మ దిక్కు కోపంతో చూశారు పెద్దలు. హనుమంతు ఆవేశంతో ఏదో అనబోతుండగా... కోదండం ఆపి, ఓరగా చూసి తల ఊపి "చంద్రమ్మా! పంతులమ్మగార్ని మేము తీసేస్తలేము. నువ్వెందుకు తొందరపడ్తవూ? చెప్తమున్ ఇంకేమైనా ఆమె చెప్పాలనుకుంటే చెప్తమునూ" అని "చెప్పవమ్మా ఓ సుజాతమ్మా" అన్నాడు మళ్ళీ.

"కోదండంగారూ! మీ తీర్పులకూ, నిర్ణయాలకూ సూచనలిచ్చే అధికారం నాకులేదంటరేమో! కానీ, చంద్రమ్మ అన్నట్టు విజ్ఞానానికీ, సమన్యకీ, ప్రాంతీయతకీ మీరు లంకె వేయడం మంచిది కాదు. ఇక మీరు అడగకున్నా, పాటించకున్నా ఇక్కడ నా అభిప్రాయం చెప్పక తప్పదు. పద్మను భర్త, అత్తమామలూ, ఈ సమాజం నిర్లక్ష్యం చేసింది. ఒక మనిషిలా ఆమెను చూడలేదు. తనను అభిమానించి, సానుభూతి చూపి, ప్రేమించే వ్యక్తి కోసం పరితపించింది. ఆ పని బాజారు చేశాడు. ఆమెకు కులం గొప్ప అనిపించలేదు. గుణమే గొప్పదని తెలిసి అతన్ని ఆమే ప్రేమించింది. వాళ్ళ ఇద్దరిలో మంచితనం వుంది. కనుక వాళ్ళకు వివాహం చేయడమే మంచిది. పద్మకు భర్తనంటున్న రామలింగం భార్యకు విడాకులివ్వడమే ఉచితం" అంది సుజాత.

జనంలో యువకుల చప్పట్లు. అంతలో ఏదో అల్లరి. మళ్ళీ నిశ్శబ్దం. తర్వాత కోదండం మెల్లగా "టీచరమ్మా! ఇది పట్నంగాదు. పల్లె. ఇక్కడ మాకు ఆచారాలూ, కట్టుబాట్లూ చాలా వుంటాయి. ఈడికొచ్చి పోలీసులూ, కోర్టులూ ఏమీ చెయ్యావు. కులాల కట్టును ఏమీ తెంపలేవు. మనిషి జీవితం దాంట్లనే వుంది" అని "ఇపటికే శాన రాత్రయింది. ఇంగ మీ తీర్మానం మేం జెస్తం ఇనుండ్రి" అన్నాడు.

హనుమంతు లేచి నిలబడి...

"రామలింగం పొట్టతిప్పల కోసం దేశం బొయ్యిండు. అతను వచ్చేవరకు ఓపిక లేనట్టు కాలుజారే తెలువక పొరపాటు చేసింది అతని భార్య పద్మ. చిన్న పిల్ల తప్పే చేసిందని మేము అనుకుంటున్నాం. పద్మ చేసిన తప్పులో ముఖ్యంగా బాజారు నేరం క్షమించరానిది. వీడు కులం మరిచి హెచ్చు తగ్గులు మరిచి వయసులో ఆమె కన్నా పెద్ద అయివుండి కూడా కాపురం బెట్ట బలిసి ఈ పని చేసి వుంటాడు. ఆ పిల్లకు లేని పోని మాయమాటలు చెప్పి ఒకటి రెండు సార్లు అక్రమ సంబంధం పెట్టుకునే వుంటడు. ఇది, అని మొట్టమొదటి తప్పు కింద లెక్కేస్తున్నం. ఐనా తప్పు తప్పే కదా! అందుకే అనికి శిక్ష తప్పదు. శిక్ష ఏమిటంటే మొదటిది ఈ పంచాదిలనే ఇప్పడే ఇక్కడనే బుద్ధి వచ్చేటట్టు లెక్కపెట్టి వీపు మీద అరడజను దెబ్బలు కట్టెతోటి కొట్టాలె. రెండోది పది వేల రూపాయలు జుల్మానా ఏస్తున్నాం. పదిహేను రోజుల్ల ఆపదివేలు తప్పనిసరిగా కోటిలింగంకి ఇయ్యాలె. ఆ పిల్ల దిక్కు కన్నెత్తి కూడా చూడకూడదు. ఇక మూడోది ఊర్లకెల్లి ఎల్లిపోయి ఊరి కొసన మాదిగిండ్ల దగ్గర గుడిసె యేసుకొని వుండాలె" అంటూ తీర్పు వినిపించాడు.

— సశేషం